


పి.వి.ఎన్. అచ్యుతవల్లి

# ఇజ్జత్

త్రాచు పాము పడగెత్తి నించున్నట్లు నిశ్చేష్టయై నిలుచుంది కనకమ్మ. గుమ్మంలో చిన్న హేండ్ బాగ్‌తో నిలుచున్న వాసవిని చూసి—

"అమ్మా!" అంటూ గుమ్మం లోపలికి రాబోయిన వాసవి—

"ఆగు!" అంటూ సింహంలా గర్జించిన రమణ రావు కేకకు అదిరిపడి బిక్క మొహం వేసింది.

"మళ్ళీ ఎందుకు వచ్చేవ్ నిన్ను ఒంటరిగా ఏదో వంక పెట్టుకొని రావద్దని ఎన్నిసార్లు చెప్పాను? "రక్కాడనీ పీకాడనీ" ఎన్నో వంకలు పెట్టావు. మొండన్నాక ఆమాత్రం కంజాయింపు చేయడా అమ్మా! దీన్ని లోపలకు రానీయకు." అంటూ విస విసా మేడమీదకు వెళ్ళిపోయాడు.

"అది కాదమ్మా!" దీనంగా ఏదో చెప్ప బోయింది వాసవి.


"వాసూ! నిన్ను కాదనలేను వాడినీ కాదనలేను. ఏదో పెద్దదాన్ని, ఒక్కగాని ఒక్క కొడుకు. వాడి అండన ఈ జీవితం వెళ్ళతీయాలనుకుంటున్నాను. నిన్ను చేరదీస్తే వాడికి దూరం అయిపోతాను. వయస్సులో ఉన్న ఆడ పిల్లతో ఈ వృద్ధ దశను ఎలా వెళ్ళమారించుకోగలను, చెప్పు!" దుఃఖంగా అంది కనకమ్మ.

"అమ్మ! నా మాట వినమ్మా. నువ్వు నన్ను అర్థం చేసుకో! అన్నయ్య పిచ్చిన పడుతున్నాడు. నాగేష్ వుట్టి రోగ్. అట్లాంటి వాడికి పెళ్ళాం అంటే ఏమిటో తెలియదు. వుట్టి స్వార్థపరుడు. మనసు, మమత, అనురాగం, అనుబంధం అనే మాటలకు అర్థం తెలియదు. అతని అందమయిన పర్సనాలిటీ వెనకాతల ఎంత ఘోరమయిన ఆలోచనలుంటాయో మీరు నమ్మలేరు."


"ఏదయినా నిన్ను అతని చేతిలో పెట్టాము. వివాహం అన్నది ఒక లాటరీ టికెట్ లాంటిది, ఆడదానికి! నీకు కట్నకానుకలిచ్చి ఒక ఇల్లూ, భర్తా అంటూ ఏర్పరచే వరకే మా బాధ్యత, నీ సంసారాన్ని తీర్చి దిద్దుకోవలసిన తెలివి నీవు అలవర్చుకోవాలి."

"అమ్మా! నాకు ఒక్క అవకాశం ఇయ్యండమ్మా! అన్నయ్యని బ్రతిమాలి, నాకు రెండు నెలలు వుండడానికి అనుమతి సంపాదించమ్మా. ఏదో ఒక ఉద్యోగం ఎంత చిన్నదయినా సరే చూసుకుంటాను. నువ్వూ నాతోనే వుండవచ్చును! అతని ఉక్కు పంజా నించి నన్ను నేను రక్షించుకోవియ్యండమ్మా" కళ్ళమ్మట నీళ్ళు తిరిగాయి వాసవికి.

కనకమ్మకి మనస్సు పీకింది. ఎంత అయినా నవమాసాలూ మోసి కన్న కూతురు. అందులో వాసవి చాలా బుద్ధిమంతురాలు. కనకమ్మకు నలుగురు కూతుళ్ళు ఒక్క కొడుకు. అందరిలోకి ఆఖరిపిల్ల వాసవి. ముగ్గురు కూతుళ్ళకు రమణరావుకీ కనకమ్మ భర్తవుండగానే పెళ్ళిళ్ళు అయ్యేయి. వాసవి బి. ఏ. దాకా చదివింది. ఫైనలియర్ పరీక్షలు ముందర పెళ్ళి సంబంధం సెటిలయింది. నాగేష్‌ని చూసి వాసవి మనస్సులో చాలా మురిసిపోయింది. మంచి కంపెనీలో ఉద్యోగం. అత్తపోరు మామ పోరూ లేదు



వున్నా ఇద్దరు ఆడబిడ్డలూ ఫారెన్ రిటర్న్స్. భార్యలు. మంచి హై సొసైటీ ఫామిలీసు వాళ్ళవి. పెద్దపెద్ద నగరాలలో కాః రం. జీవితం అంతా కార్పెట్లు పరచిన భవ ాలలోనూ కార్లలోనూ తిరగ వచ్చును. కలలలో తేలి పోయింది వాసవి. పదిహేను వేలు కట్నం. అయిదువేలు ఆడబిడ్డ లాంఛనాలలో ఆకాశమంత మండపం భూదేవి అంత అరుగులో బంధువులంతా భళీభళీ అనేవిధంగా ఆరాటంగా చేసాడు రమణరావు చెల్లెలు వాసవి పెళ్ళి. పెళ్ళి అయిన అయిదోరోజున నాగేష్ వాసవిని ప్రయాణం చేసాడు.



"హనీమూన్ ట్రిప్ వేస్తారా బావగారూ!" అన్నాడు రమణరావు. "నాకు అన్నిరోజులు సెలవు లేవు. ఒక వారమే తీసుకున్న సెలవు. ఉద్యోగంలో జాయిన్ అయిపోతాను." అన్నాడు. ఒంటరి కాపురం కొత్త కాపురం అనీ, నాలుగయిదు రకాల ఊరగాయలు, స్వీట్స్, వడియాలు, అప్పడాలూ అన్నీ సర్ది ఇచ్చింది భవాని. వాసవి అన్నకు వదినకూ పాదాభి వందనం చేసి భర్తతో ప్రయాణ మయింది. పెద్ద నగరంలో మేడ మీద పోర్షన్ వీళ్ళది. సోఫాసెట్టు-గాడ్రేజ్ బీరువా. కెల్వినేటర్ ఫ్రిజ్ హంగూ ఆర్భాటమూ బాగానే వుంది. వంటకు సామాన్లు స్టీల్ గిన్నెలు. భార్యాభర్త ఇద్దరూ బజారుకు వెళ్ళి అన్నీ కొనుక్కుని తెచ్చుకున్నారు. వారం రోజులు గడిచాయి. "వాసూ! ఇవ్వేళ మా ఫ్రెండ్స్‌ని డిన్నర్‌కి పిలిచాను. శాయమ్మని సాయంవుండమని ప్రిపరేషన్స్ హెవీగా చేయాలి. జీడి పప్పు పకోడీలు మర్చిపోకు" అన్నాడు. వాసవికి ఇల్లాంటి పార్టీలంటే చాలా సరదా. తను ఒక హోదాగల భర్తకు భార్య ఇప్పుడు. తను అతని డిగ్నిటీని మెయిన్‌టెయిన్ చేయాలి. చేయాలి. శాయమ్మ సాయం చేయగా, ఒంటి గంట వించీ రెక్కలు ముక్కలు చేసుకుని ఇల్లంతా దులిపి కడిగి ముగ్గులు పెట్టింది. డోర్ కర్టెన్, టేబిల్ క్లాత్ అన్నీ మార్చి మార్చి వేసింది. ఆరింటికంతా వంట రెడీ చేసి తాను స్నానం చేసి బట్టలు మార్చుకుని ఎదురుచూస్తూ కూర్చుంది. రాత్రి తొమ్మిది అవుతుండగా నాగేష్, ఇంకొకతను వచ్చేరు. ఫ్రెండ్స్ అన్నారు ఒక్కతన్నే తీసుకువచ్చే రేమిటి? అనుకుంది. మిగిలిన వాళ్ళు వెనకాతల ఇంకో కార్లో వస్తున్నారేమో అనుకుంది.

"వాసూ! ఇతను, మా బావగారితో ఫారెన్‌లో చాలా కాలం వున్నారు. మిస్టర్ వినయరాజ్! చాలా ఫారెన్ కంట్రీల్లో. ఇతను పనిచేసే కంపెనీలకు బ్రాంచీలున్నాయి. నువ్వు చాలా జాగ్రతగా డీల్ చేయాలి" అన్నాడు నాగేష్ బెడ్‌రూంలోకి తీసుకు వెళ్ళి వాసవితో గుసగుసగా. ముసిముసిగా నవ్వింది వాసవి. కొత్త వాళ్ళతో తను అసలు ఒకిగా మాట్లాడనే మాట్లాడలేదు. ఎందుకో అతనికి ఇంత భయం!

డైనింగ్ టేబులు మీద అన్నీ సర్దింది. వినయరాజ్ చాలా పొడుగ్గా వున్నాడు సన్నగా వున్నాడు. తెల్లగా వున్నాడు.

"మీట్ మై వైఫ్" అన్నాడు నాగేష్.

"వెరీ బ్యూటిఫుల్." అన్నాడు.

అతని కాంప్లిమెంట్‌కి నాగేష్ ముఖం విప్పారింది. గర్వంగా వాసవికేసి చూసాడు. కబుర్లు చెప్పుకుంటూ భోజనాలు చేసారు. బెడ్‌రూం లోకి వచ్చేక.

"ఇతను ఒక్కరే వచ్చారేం? ఫ్రెండ్స్ అంటే అయిదారుగురు వస్తారనుకున్నాను. చాలా చేసేను వంట. చాలా మిగిలిపోయింది" అంది.

"వన్ యట్ ఎ టైం. వాసూ! నువ్వు ఇంకా చాలా చిన్నదానివి. ఐ మీన్ ఇల్లాంటి విషయాల్లో. ఏం బెదరకూడదు. అంతా నాజూగ్గా. అలవాటున్నట్లే నటించాలి. బీ ఛియర్‌ఫుల్! నేను సెకండ్‌షో పిక్చర్ చూసి వస్తాను. యూ మస్ట్ ఎంటర్‌టయిన్ హిం" అంటూ గబగబా హాలులోకి వచ్చేడు. వినయరాజ్ ఏదో పత్రిక చూస్తున్నవాడల్లా లేచాడు.

"జస్టు ఫైవ్ మినిట్స్. యూకెన్ టేక్ రెస్ట్. వాసూ! ఈయనకి మన బెడ్‌రూం చూపించు." అంటూ బూట్లు టక టక లాడించుకుంటూ మేడమెట్లు దిగి వెళ్ళి పోయేడు.

"ఓ! వెరీ ఫైన్ మాన్! యూ ఆర్ వెరీ లక్కీ!" అన్నాడు వినయరాజ్.

వాసవి అతనికి బెడ్ రూం చూపెట్టి ఇవతల హాలులో కూర్చుంది. వినయరాజ్ సూటూ బూటూ విప్పి హాంగర్‌కి తగిలించి, అక్కడ నాగేష్ నైట్‌వేర్ డ్రస్సు వుంటే వేసుకుని డబుల్ కాట్ ఫోమ్‌బెడ్ మీద కాళ్ళు బార్లా జాపి విశ్రాంతిగా పడుకున్నాడు. ఇవతల హాలులో కూర్చున్న వాసవి గుండె దడదడ కొట్టుకోసాగింది. ఇదేమిటితను. ఆతన్నెవర్నో ముక్కూ మొహం తెలియని వాడితో తనెలా కబుర్లు చెపుతూ ఎంటర్‌టైన్ చెయ్యగలదు. అసలు సెకండ్ షో పిక్చర్‌కి వెళ్ళ వలసినంత ఖర్మేమి వచ్చింది. అతను బెడ్ రూంలో పడుకుంటే తమరిద్దరూ డ్రాయింగ్ హాలులో సోఫా కం బెడ్స్ మీద పడుకోవచ్చును. వంటరిగా తనని వదిలేసి :... ఏం మనిషి! ఇదేనా వీళ్ళ నాగరికత! రాత్రి రెండున్నర దాకా అల్లానే పొడికళ్ళు పెట్టుకొని ఎదురు చూస్తూ కూర్చుంది. అప్పుడు వచ్చేడు నాగేష్. డోర్‌బెల్ మోగగానే తలుపు తీసింది.

"అమ్మయ్య,వచ్చేరా! అదేమిటి రెండో మాటకు అవకాశం ఇయ్యకుండా అల్లా వెళ్ళిపోయారు. ఆయనేమనుకుంటారు?" అంది క్షణం పేపు వాసవికేసి ఎగా దిగా చూశాడు. డిన్నర్ టైంలో కట్టిన డ్రెస్ మార్చలేదు. ఎల్లా వేసుకున్న జుట్టు ముడి అల్లానే వుంది.

"నీకసలు మానర్స్ తెలియవు. అతని ఖర్మాన్ని అతన్ని బెడ్‌రూంలో వదిలేసి ఇవ

తలకు వచ్చి కూర్చు న్నావా! ఏమను కుంటాడు?"

"అనుకునేదేముంది? ఆయన నిద్రపోతు న్నారనుకున్నాను. మీ ు ఆయన్ని రెస్టు తీసుకోమని చెప్పి వెళ్ళి యేరు. నేను పని మాలా ఆయనతో కబు వేసుకుని ఆయన నిద్ర చెడగొట్టనా?"

భ భ! డర్టీ క్రిచర్" అవకాశం విని యోగించుకోవటం నీక తెలియదు. వుట్టి మట్టి ముద్దవి. అతని చేతిలో ఎన్నెన్నో పెద్ద పెద్ద కంపెనీలు వున్నాయి. ఏ "వియన్నా"లో వున్న కంపెనీకో మన్ని "జి. యమ్"గా వేసాడ ఎ ఎంత లగ్జూరి యస్ లైఫ్ మనం లీడ్ చేయవచ్చునో నీకు తెలియదు. ఇప్పటికయ ా మించింది లేదు. వైట్ మాక్సీ వేసుక . అతన్ని లేపి కొంచెం...."


"ఏమిటి మీరంటున్న దీ?" అంది నిర్ఘాంత పోయి.

"వారం రోజులు అ యినా నీకు ఇంకా కొ తేనా! ఆ భయం పొ వాలి. నీకు సెక్స్ అంటే చాలా భయం."

"ఛఛ. వరాయి వాళ ...."

"పెళ్ళయేదాకా నేన నీకు వ రా యి వాడవే! ఈ లైసెన్స్ కొ సం మీ పెద్దవాళ్ళు పాతికవేలు ఖర్చుపెట్టారు అంతేకానీ నీవు నీ వయస్సంతా వ్యర్థమయి కలలతో నిన్నేలు రాజకుమారునిగురించిన ఊహలలోకరిగించు కున్నావు. ఐ హేట్ స్ నాస్టీ కల్చర్. వయస్సు మరి రమ్మంటే రాదు. నీకు అందం వుంది. చదువుంది. ఇ ంటి అవకాశాలు ఉపయోగించుకుంటే కూనాకూ ఉభయ తారకంగా వుంటుంది. తె విగా మానేజ్ చేసా మంటే లోకం దృష్టిలో నం ఆదర్శవంత మయిన దంపతుల మ తాము లేని పోని అల్లరి చేసావంటే"..... ాసవి ముఖంచూసి ఆగిపోయాడు. వాక్యం పూ ర్తి చేయకుండా వాసవి ముఖం ఎర్ర బడి ది. కళ్ళునిప్పుల్లా కణకణలాడు తున్నాయి.

"ఛఛ! మీకు సిగ్గు మూలేదూ! పెళ్ళి చేసుకున్న భార్యను ెయాలిగా వుప యోగించుకోవాలను కుం న్నారా? అందుకు నేనెందుకు? వందో ె మ్యో వదేస్తే మీ ఫ్రెండ్స్ని తృప్తి వ చటానికి నాకన్నా అందమయిన వాళ్ళకో మంది దొరుకు తారు."




"దొరుకు తారు. ఎందుకుదొరకరూ? కానీ కొంతమందికి ఫామిలీ లేడీస్ చేత ప్రేమింప బడటం ఇష్టం వుంటుంది. అనవసరం అయిన తర్కంతో డోన్ట్ వేస్టు ది ప్రెషస్ టైం, బీక్విక్ అండ్ ఛియర్ ఫుల్!"

"ఛఛ! మీరు ఎన్ని విధాల చెప్పినా నా కిల్లాంటివి వచ్చవు."


"నాకు తెలుసు కొత్త పెళ్లి కూతురివి వెంటనే ఉత్సాహంచూపితే నేనేమన్నా అను కుంటానని భయపడుతున్నావు. నీ అందం సొగసు చూపే, నీ కళ్ళల్లో వెలిగే ధైర్యం చూపే నీవే నాకు తగిన భార్యవనుకున్నాను. అందుకనే నిన్ను పెళ్ళిచేసుకున్నాను. ఇంక అనవసర కాలయాపనచేయకు."

"ఛఛ మీకు ఇంత అభిమానం లేకుండా పెళ్లాన్ని ఉపయోగించి పెద్దమనుష్యులను ట్రాప్‌చేయాలనే ఉద్దేశ్యం ఎందుకువచ్చిందో నాకు అర్థం కావటం లేదు." "ఎవరు పెద్ద మనుష్యులు! అవకాశం దొరకని వాళ్ళంతా పెద్దమనుష్యులే! వాళ్ళ వాళ్ల కోరికల్ని పసి గట్టి అవితీరుస్తూ మనం వాళ్లఆసరాతో సభ్య ప్రపంచంలో గొప్ప వాళ్ళుగా చెలామణీ కావాలి!"

"మీరెన్నిచెప్పినా నేనల్లాంటి పనులుచేయ లేను. నన్నిందులోకి ఇరికించకండి!" అంది చేతులు జోడిస్తూ.

నాగేష్‌కి కోపం వచ్చింది.

"యూ డర్టీబిచ్! మెల్లిగానచ్చచెప్పితే వినవుకదూ! ఎల్లా దారికి రావో నేనూ చూస్తాను. నీవు నేను తాళికట్టి తెచ్చుకున్న భార్యవు. నన్ను వదిలేస్తే నీకు ఈ సమా జంలో దొరికేది వెలయాలి స్థానమే! అది గుర్తుంచుకో! భర్త వదిలిన భార్యలు పూర్వం పుట్టిళ్లల్లో వంటలక్కలుగా, అన్న దమ్ముల పిల్లలకు ఆయాగా, వదినలకు నమ్మక మయిన దాసీదానిలా కాలం గడిపే వారు. ఇప్పుడు చదువుకున్నామన్న గర్వంలో భర్తలకు ఎదురు తిరిగిన భార్యలు పైకి నాగరీకంగా తోటి ఉద్యోగస్తులతో లొంగి పోవాల్సి వస్తోంది, దానిని ఏమిటంటారు? అందరూ నీతి కబుర్లు చెప్పేవారే! నువ్వే ఆలోచించుకో! నా మాటకు ఎదురు తిరిగి న్నాడు నీకి ఇంట్లో స్థానం లేదు. నువ్వీ ఇంట్లో స్థానం ఎప్పుడయితే పోగొట్టుకున్నా వో అప్పుడే సమాజంలో నీ స్థానం "బెల్లం కుండ స్థాయికి దిగిపోతుంది," వాసవికి దిక్కుతోచలేదు. ఇల్లాంటి భర్త లుంటారా! మగవాళ్ళు అధికారం కోసం సంఘంలో ఉన్నతమైన పొజిషన్‌కోసం కట్టుకున్న భార్యనే ఉంపుడుకత్తెల స్థానానికి దిగజార్చే స్తున్నారా? పెద్దఉద్యోగస్తుడు అనుకున్నారు. తనవాళ్ళు కుటుంబంలో ఆఖరు పిల్లకదా అని ఉన్నదంతా ఊడ్చిపెట్టి తనకి పెళ్ళి చేసారు. బి. ఏ. అన్నికంప్లీట్ చేయలేదు. ఎల్లాగో ఇంటికివెళ్ళాలి. అన్నయ్యను బ్రతి మాలి చదువుకోవాలి. దానికి సరిపడగా ఉద్యోగం సంపాదించుకోవాలి. తన కాళ్ళ మీద తను నిలబడాలి. తెల్లవారినా తన



నిర్ణయం చెప్పింది నాగేష్‌తో. అతను విరగబడి నవ్వాడు. "నీ ఇష్టం వచ్చినప్పుడు వెళ్లు. నీ ఇష్టం వచ్చినప్పుడు రా! ఏ హేవ్ నో అబ్జక్షన్" అన్నాడు. ఇంటికి వచ్చింది. కొత్త కదా, బెంగ పెట్టుకుని వచ్చిందనుకున్నారు. నాలుగయిదు రోజులు అన్న, వదిన, తల్లి వాసవిని అపురూపంగా చూసేరు.

ఒక రోజు నెమ్మదిగా భవాని భోజనాలయినాక రమణారావు మంచం మీద జారబడినప్పుడు చెప్పింది.

"మీ చెల్లి కాపురానికి వెళ్ళదట" అంది. పక్కలో ఆటంబాంబు పేలినట్లు అదిరిపడ్డాడు.

"అదేమిటి?"

"ఏమో! బి.ఎ. పూర్తిచేసి ఉద్యోగం చేస్తుందట. తల్లీ, తనూ వేరే వుంటారట."

"ఎంచేతట!" భవాని తటపటాయించింది. 'ఎంచేతని' తనూ ఆడబిడ్డని గుచ్చి గుచ్చి అడగలేదు.

"దూర ప్రాంతం. మన భాషా, గోలా కాదుకదా! భయపడిందేమో!" నసిగింది.

"నీ ముఖంలాగుంది. ఈ రోజు పెళ్ళి అయితే మర్నాడు అమెరికాకు పోతున్నారు, ఓనమాలు రాని ఆడపిల్లలు. దీనికే భయం! ఇంగ్లీషులో డిబేటుల్లో కూడా పాల్గొనేది కదా?" అనేసరికి ఇంట్లో పెద్ద చర్చ మొదలయ్యింది.

"ఇంకా పెళ్ళికి చేసిన అప్పు తీర్చనే లేదు. అప్పుడే కాపురం కచ్చికలు చేసుకుని వొచ్చేవా?" అన్నాడు. వాసవికి అన్నవద్ద భయం, మాట్లాడటానికి జంకు.

"నేను చదువుకుంటాను" అంది తల వంచుకుని.

"అప్పుడే చెప్పలేకపోయావా? డిగ్రీ వచ్చే దాకా పెళ్ళి చేసుకోనని! అప్పుడేమో ఇష్టపడినట్లు చెప్పావు. నీకు మనసా కర్మణా నచ్చిన సంబంధంకదా అని మనతాహతుకు మించి కట్నం ఇచ్చి పెళ్ళిచేసాను. అక్కయ్యల కన్నా నిన్నన్నివిధాలా పై మెట్టు మీద వుండాలని ఆశించాను. నీకేమిలోటు? రవ్వల సెట్టు పెట్టారు. వెయ్యేసి రూపాయల పట్టు చీరలు అయిదారు కొన్నారు. మీరిద్దరూ ప్రక్క ప్రక్కన నించుంటే ఈడూజోడూ చక్కగా వున్నారు. చూస్తే దిష్టితగులుతుందేమో అని భయం వేస్తూంది" వాసవికి ఇష్టంలేదా నాగేష్ అంటే! ఇష్టం వుంది, భర్తగా భరించకలదు. కాని అతను ఆడమన్న ఆటల్లా ఆడటంతన మనస్సు శరీరమూ కూడా అంగీకరించదు. కాని ఇది తనవాళ్లతో ఎల్లా చెప్పుకుంటుంది! చెప్పినా నమ్మరు కూడాను "అత్త మామా చిరాకు పడతారు." అంది, భళ్లుమని నవ్వాడు రమణరావు.


"మా సేవాఅమ్మా నీముద్దులకూతురు మాట! మీ అల్లుడుగారు చిరాకు పడతారుట, అంచేత ఈమెగారు కాపురం వది లేసుకుంటుందిట. ఏమి ఆడపిల్లలు నాయనా! ఈ సినిమాలూ నవలలూ అల్లానే వస్తున్నాయి. వ్యక్తిత్వం గాడిదగుడ్డూ అంటూ ఆడపిల్లలందర్నీ భర్తలని వదిలేయమని వ్రాసివదేస్తారు ఈ రచయిత్రులు. ఇంట్లోమళ్ళీ వీళ్ళే భర్తలపాదాల మీద పడి బ్రతుకుతారు. భర్తలు అంటే భయం! ప్రతినవలా మా శ్రీవారి చరణపద్మములకు అంటూ అంకితం!"... భవానీకూడా పకపక నవ్వింది.

"వాసూ! మీ అన్నయ్య తక్కువతిన్నారా పెరుగు గట్టిగా తోడుకోక పోతే ఒకతప్పు! గేదె పాలివ్వకుండా తన్నేస్తే ఒక తప్పు! బుజ్జిగాడు అన్నం తినకుండా నిద్ర పోతే నాదే తప్పు! ఈ ఇంట్లో ఏచిన్న సంఘటన రోజువారీ దినకృత్యానికి విభిన్నంగా జరిగినా నాదే తప్పు అని నన్ను సతాయిస్తారు! ఈమగాళ్ళందరికీ ఒకటే జబ్బు! తనచాతకాని తనాన్ని ప్రదర్శించాల్సివస్తే దాని బాధ్యత పెళ్ళాల మీద ఈజీగాతుదేస్తారు!" కొండంత మబ్బు ఒక్కగాలి విసురుతో కకావికలై పోయినట్లు వాతావరణం తేలిక అయిపోయింది. వాసవికివాళ్ళకి అర్థమయ్యేరీతిలో తన కష్టం ఎల్లా విడమర్చి చెప్పాలో అర్థం కాలేదు. ఇరుగు పొరుగూ "ఎం వచ్చేసావు? ఎన్నాళ్ళుంటావు? మీరు కూడా ఫారిన్ వెళతారా! ఎంత అదృష్టవంతురాలివి! మీ అత్తవారింట్లో అంతా ఫారెన్ కంట్రీల్లో గడిపి వచ్చినవాళ్ళట కదా!" అంటూ చుట్టుముట్టేవారు_అందరి దగ్గర డాబుగా దర్జాగా పట్నం విశేషాలన్నీ చెప్పేది. రాత్రిళ్ళు పక్క మీద పడుక్కున్నాక దిండు తడిసేలా కన్నీళ్ళు కార్చేది_భగవంతుడా! కట్టుకున్న భర్తకు ఇంత దుష్టబుద్ధిఎందుకు పెట్టేవు? తనసంసారం తను గుట్టుగా సాంగించుకునేది! కొరగాని నోమునోచాను అని కన్నీరు మున్నీరు అయ్యేది.

వారంపదిరోజులు గడిచేసరికల్లా నాగేష్ వాళ్ళ అక్కయ్యా దిగబడ్డారు. వాళ్ళనిచూసి బిత్తర పోయింది వాసవి. ఆవిడ ఏమీ జరగనట్లే మామూలుగా మాట్లాడసాగింది.

"కొత్త కాపురం ముచ్చట చూద్దామని నాలుగు రోజులు పాటువుందామని వొచ్చేము. అత్తగారూ! మీమరదలు పుట్టింటికి వెళ్ళిందన్నాడు మావాడు, పోనీ ఇక్కడే చూసి పోవచ్చునని ఇల్లా దిగబడ్డాను!"

అయ్యయ్యో పోనీ లెండి! ఎంత పని జరిగింది. మా ఇంట్లో నాలుగు రోజులుండండి. సరదాగా. "అన్నది కనకమ్మ. "వుంటానికి




వుండటానికికుదరదు నాకన్నలు లేవేదు తను వస్తే తీసుకు వెళ్తాను" అన్నాడు. నాగేష్‌కి కనకమ్మ భవానీ హడావిడి చేస్తూ నాగేష్ అక్కగారికి సపర్యలు చేసారు. ఒక్క పూటన్నా వుండమని బ్రతిమిలాడారు. రాత్రి నాగేష్ అన్నాడు. గదిలో "వాసవీ! నువ్వు రాక పోయినా బలవంతగా నా కంపేస్తారు మీవాళ్లు. ఏదన్నా నిర్ణయిం తీసుకొనేముందు బాగా ఆలోచించటం మంచిది. నీ అందం చూసే మోహపడ్డాన తెలివయిన దానివనుకున్నాను. నాలా మరొకరు ఎవరూ నీచుట్టూ తిరగరు. నీ గౌరవ స్థానం నాతో వుంచేనే వుంటుంది. ఆలోచించుకో!" అన్నాడు.


"నన్ను అల్లాంటి వాటికి వినియోగించకండి. దయవుంచి నన్ను మామూలు భార్యగా చూడండి" అర్థింపుగా అంది.

"అ ప్రమాదం నేను నిన్ను అడ్డమైన వాళ్ళకీ అప్పచెప్తానని ఎల్లా అనుకున్నావు? యూ ఆర్ ఎక్స్‌ప్రెషన్ బర్డెన్ డు. మి. నిన్ను ఇంకోళ్ళకి అప్పగించటమే న వృత్తి అనుకోకు! నాకు ఉపకారం చేసారని నమ్మకమూ, తగినంత స్టేటస్, వుండేనే తను వాళ్ళతో స్నేహం చేస్తాను" వాసని మాట్లాడలేదు.

మర్నాడు నాగేష్ వాళ్ళ అక్కగారితో బయలు దేరింది వాసని అతనితో మామూలుగానే పంచరించ గలిగేది. నెల రెండు నెలలు గడిచే సరికి ఎవరో ఏదో కంపెనీకి పెద్ద మానేజరో, షేర్ హోల్డరో అంటూ తీసుకు రావటం, డిన్నర్లకి టీపార్టీలకి పిలవటం వాసని నివాళ్ళతో సమంగా వుండలేదు సహాయించటం అతని బాధ భరాయించలే తనుపుట్టింటికి ఎచ్చేయటం పుట్టింట్లో తను వారం పది రోజులుండేసరికి ఏదో వంకతో నాగేష్ వచ్చి తీసుకుపోవటం జరుగుతూ వచ్చింది. నాగేష్‌తో ఈసారి కచ్చితంగా చెప్పింది తనకోసం రావద్దని. ఇప్పటికే గుసగుసలు పోతూ అందరూ చెవులు కొరుక్కుంటున్నారు.

"ఏమిటి కనకమ్మో దినా నీ అమ్మాయికి కాపరం అంటే కంగారుట కదా!" అంటూ ఇద్దరు ముగ్గురు ముఖాలమీదనే అడిగేయటం ప్రారంభించారు. "కనకమ్మ కీభజనకి బయటికి వెళ్ళి మునపట్లా అందరితో సరదాగా కబుర్లు చెప్పుకోవాలంటే జంకుపుట్టింది. రమణ రావుకి వాసవి పెళ్ళికి చేసిన అప్పుడే పడ్డీలు కట్టలేక సతమత మవుతూ వుంటే వాసవి మూడు మూణ్నాలకీ రావటం, ఆమె వచ్చిన నాలుగయిదు రోజుల్లో అతను రావటం అతనికి అల్లుడు మర్యాదలన్నీ జరపవలసి రావటం విసుగెత్తిపోతోంది. పది పన్నెండు సార్లు ఇంకా సంవత్సరమన్నా తిరగకముందే ఇల్లాజరగటంతో రమణరావుకి ప్రాణం చిరాకెత్తిపోయింది. చెల్లిని అంత కఠినంగా మందలించి మేడమీదకు వెళ్ళినాక రమణరావుకి బాధవేసింది. "ఏదో చిన్నపిల్ల ఎందుకో అతనంటే భయపడుతూంది. పైన వివరంగా చెప్పటానికి సిగ్గుపడుతోవుంది వుండ వచ్చును నెమ్మదిగా బుజ్జగించి అడగమనాలి భవానీని" అనుకున్నాడు.

'నేనేంచేయనుచెప్పు!' కనకమ్మ కళ్ళమ్మట నీళ్ళు పెట్టుకుంటోంది. వాసవికి శరీరం నిస్త్రాణ అయిపోయింది. ఇంత మంది పెళ్ళిళ్ళు చేసుకుంటున్నారు. సంసారాలు చేసుకుంటున్నారు. ఇల్లాంటివాడు తనకే దొరకాలా ఇల్లాంటి వాళ్ళు వుంటూనే వుంటారు. ఇష్టం వుందోలేకో అలవాటు అయ్యో పొరపాటు అయ్యో ఇల్లాసంచరిస్తూనే వుంటారు. తల్లి అన్నకు ఇరుగు పొరుగూ వాళ్ళకీ బంధువులకీ అందరికీ తనప్రవర్తన అగౌరవకరంగా వుంది, తను కళ్ళు మూసుకుని అతని పాటకు తాళం వేయగలిగితే ఇంతమందీ తనని మెచ్చుకుంటారు. తను ఆత్మని చంపి శరీరాన్ని ఉపయోగించుకుంటే ఇంతమందీతనని మెచ్చుకుని మేతోలు కప్పుతారు. ఈ సమాజంలో నీతి నిజాయితీ అన్నీ దర్జా, హోదాల ముసుగుల్లో వుంటాయి. ఎన్ని అవినీతి కరమంపనులు





అప్రతిష్ఠ కరమయిన పనులు చేసినా నలుగురాళ్ళకూడ బెట్టి కార్లూ, మేడలూ సమకూర్చుకుంటే వాళ్ళే సంఘంలో పెద్దమనుష్యుల కింద చలామణీ అవుతారు. వాసవి చటుక్కున తల్లి కాళ్ళకు నమస్కరించింది. గిరుక్కున వెనక్కు తిరిగింది వాసవి.

చాలారోజుల తర్వాత కనకమ్మ వాళ్ల ఇల్లు అంతా హడావిడిగా వుంది. నాగేశ్ వాసవిలు నాలుగు సంవత్సరాలు స్వీడన్‌లో వుండి ఆ రోజే తిరిగి వచ్చేరు, వాళ్ళుఢిల్లీ రాగానే రమణరావు వెళ్ళి చెల్లెలినీ బావగారినీ తమ ఇంటికి రమ్మని బ్రతిమాలారు.

ఇంపోర్టెడ్ కారులో వాసవీ నాగేశ్ వచ్చే సరికి రమణరావు స్నేహితులూ, బంధువులు, ఇరుగుపొరుగువాళ్ళు అందరూ వచ్చేరు. కనకమ్మ, వాసవి కారు దిగుతూనే వెళ్ళి కావలించుకొని కన్నీరు కార్చింది. రెండువేలు ఖర్చుపెట్టి గ్రాండ్‌గా డిన్నర్ పార్టీ ఇచ్చాడు బంధువులకూ, ముఖ్యస్నేహితులకూ రమణరావు. నాగేశ్ వాసవివైపు గర్వంగా చూసేడు. వాసవి తెల్లగా అందంగా నాజూకుగా తయారయ్యింది. కనకమ్మ కూతుర్ని కూతురికున్న నగలనీ, చీరలనీ గుమ్మంలో వున్న ఖరీదయిన కారునీ చూసి పొంగిపోయింది. రాత్రి పన్నెండుగంటలదాకా నాగేశ్‌తో ఫారెన్ కబుర్లు చెప్పించుకుని విని సంతోషించేడు రమణరావు, చెల్లెలికి ఆరువందలు పెట్టి కంచి పట్టుచీర కొన్నాడు, బావగారికి టూ ఇన్ వన్ టేప్‌రికార్డర్ రెండువేలు పెట్టి కొని బహుమతిగా ఇచ్చాడు.

"వాసూ! కాపురానికి వెళ్ళమంటే రోజుకోసారి పారిపోయి వచ్చేదానివి. ఇప్పుడు చూసేవా! నలుగురిలో ఎంత గౌరవంగా ఎంత హుందాతనంగా వున్నావో! నీనుంచి మన కుటుంబం పరువు ప్రతిష్ఠ ఎంత పెరిగాయో చూసేవా! నాగేశ్ చాలా మంచివాడు. నిన్ను ఎంత అపురూపంగా చూసుకుంటున్నాడో చూడు!" అన్నాడు రమణరావు.

"నువ్వేదో నా సంపాదన తినేస్తావని నీకానాడు నేను అండగా నిలవలేదు అనుకున్నావు. కారణం అదికాదు. మేము అంత ఖచ్చితంగా ఆరోజు నిన్ను అలా విదిలించి నీకు మా ఇంట్లో స్థానం లేదని చెప్పబట్టే నువ్వీరోజు ఇంత గౌరవానికి అర్హురాలివి అయ్యేవు" అన్నాడు మళ్ళీ.

వాసవి నవ్వింది. గుండె మండినా పైకి అలవాటు అయిన వెన్నెల వెడనవ్వు నవ్వింది.

"పిచ్చి అన్నయ్యా! నిలా అంతా వుండరు. నేనేది కోల్పోయి ఇంత ఆడంబరాన్ని కొనుక్కున్నానో! నీకు తెలియదు. నాగేశ్ మంచితనం, ప్రేమ-పాలిచ్చే గేదె మీద పాలు అమ్ముకునేవాడికి వుండే ప్రేమ లాంటిదని మీకు తెలియదు. పోనివ్వండి! నేను మీ అందరి గౌరవమూ నిలిపాను! నా మనసూ శరీరమూ అగ్నిజ్వాలలో దగ్ధమయితేనేంకాక! ఒక ఆడపిల్ల శరీరానికీ మనస్సుకూ నేటి సమాజంలో విలువలేదు. బాహ్యాడంబరానికే విలువ, గౌరవమూ! అది నేను పొందాను అంతే చాలు!" అనుకుంది వాసవి!

ఇరుగుపొరుగు చుట్టాలు పక్కాలూ అందరూ వాసవి అదృష్టాన్ని అందచందాన్ని నాగేశ్ సమర్థతనీ అభినందించారు. వాసవికి వీళ్లందరి వెర్రివాలకాలనీ చూసి గట్టిగా నవ్వాలనిపించింది. నాగేశ్ మంచి తనంలో వున్న దానవతని విప్పి చెప్పాలని పించింది. కాని కాని తనలోతనే ఆవేశాన్ని అణుచుకొంది. ఆవేశంతో పిచ్చి పట్టినట్లు తన వ్యధఅంతా వెళ్లబోసు కున్నా తన నెవరూ పట్టించుకోరు పైగా లేని పోని కట్టు కధలు అన్నీ అల్లుతారు, తనఅన్నయ్య తల్లి వాళ్ళు ఇప్పుడున్న సంతోషంలో సగం కూడా మునుపు పొందలేక పోయేవాళ్ళు తన బాధ వేదనని వాళ్ళు భరించలేరు. కేవలం గౌరవం కోసం ఎంతయినా డబ్బు ఖర్చు పెడతారు. ఈనాడు పార్టీ కోసం అభినందన పరంపరల కోసం ఒక మధ్య తరగతి వాళ్ళు ఆడపిల్ల పెళ్ళి చేయగలిగినంత డబ్బు ఖర్చు పెట్టారు. ఈ డబ్బులో సగం తనని ఆదుకుందురు ఆనాడు ఖర్చు పెట్టగలిగితే తన మనస్సుకీ రంపపు కోతవుండేది కాదు. ఆడపిల్లని అందులో తను ఇంటిలో పుట్టి పెరిగిన ఆడపిల్లనినమ్మ లేని తనవాళ్ళు ముక్కు మొఖం తెలియని తమ డబ్బుకి అమ్ముడు పోయి వచ్చిన వాడి మాటలని నమ్మటం ఎంత అవమాన కరమయిన విషయం? తనకి జీవించాలనివుంది. ఇంకాఇంకా లోకంలో జరిగే వింతలన్ని చూడాలని వుంది. భర్త అండలేక పుట్టింటి అండలేక తనని తను రక్షించుకునే విధానం తనక్కి బోధపడలేదు. అతని నుంచివిడిపోయి తను బ్రతక గలిగినా తనకి దారే దొరుకునేమో! ఈ పతివ్రతల దేశంలో ఆడది గౌరవంగా బ్రతకాలంటే ఇంతకంటె వేరు దారి లేదేమొ! విడిపోయి తనకీ తనవాళ్ళకీ అవమానకరమయిన అగౌరవం తీసుకు వచ్చి బ్రతకటం కంటె అతనితో వుంటే తన మనస్సుకి నచ్చిన దారికాకపోయినా ఇంత గౌరవం పరువు ప్రతిష్ఠా మూట గట్టగలిగిందికదా! తనుఎంత తెలివయిన నిర్ణయం తీసుకొంది!

తనని తను చూసుకుని మొదటిసారిగా గర్వించ గలిగింది. వాసవి—